# అంజన్నకు అభిషేకం...రామయ్యకు కల్యాణం

**భద్రాచలం టౌన్, జూన్ 9, ప్రజా జ్యోతి**, భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో దాసాంజనేయస్వామి వారికి మంగళవారం సందర్భంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 10 | జూన్ | 2026 ◆ పేజీలు : 8




- జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు కాగితాలకే పరిమితం
- ఆదివాసీల అమాయకత్వమే పెట్టుబడి
- గిరిజనుల పొట్ట కొడుతూ కోట్లు గడిస్తున్న బడాబాబులు
- కానరాని సీసీ కెమెరాలు, వే బ్రిడ్జిలు మాయం
- యథేచ్ఛగా బినామీ బడాబాబుల ఘరానా దోపిడీ
- అధికారులు ఎందుకు చూసీ చూడనట్లు ఉంటున్నారు...?

## ఇసుక ర్యాంపుల...

4 లో..

# ఇంద్రజాలం

గోదావరి తీరం వెంబడి వెలసిన ఇసుక ర్యాంపులు నేడు 'దోపిడీ కేంద్రాలు'గా మారాయి. "గిరిజన సొసైటీల ద్వారా ఉపాధి" అనే పేరుతో ప్రారంభమైన ఈ ర్యాంపులు, ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని బినామీ కాంట్రాక్టర్లు కోట్లు గడించే అడ్డాలుగా మార్చుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక ర్యాంపుల వద్ద సీసీ కెమెరాలు మరియు వే బ్రిడ్జిలు ఉండవలసిన అవసరం ఉంది. కానీ ఇసుక ర్యాంపు కేంద్రాలలో సీసీ కెమెరాల జాడే లేకాపాయే. వే బ్రిడ్జిల ఆచూకీ కానరాక పాయే. ప్రభుత్వ నిబంధనలన్నీ కాగితాలకే పరిమితం కాగా, క్షేత్రస్థాయిలో మాత్రం ఇసుకాసురుల రాజ్యం నడుస్తోంది. దోచుకో... దాచుకో... అన్న చందంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇసుక ర్యాంపుల ఇంద్రజాలంతో బినామి బడాబాబులు రాజ్యమేలుతూ... కోట్లకు పడగలెత్తుతున్న పరిస్థితి కళ్ళకు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

● మణుగూరు, ప్రజాజ్యోతి

# ఉత్తమవిద్యా కేంద్రంగా తెలంగాణ



- సమాజంలో సమానత్వం విద్యతోనే సాధ్యం
- అత్యాధునిక సదుపాయాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం
- నియోజకవర్గంలో 200 కోట్ల తో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల
- స్థానిక ఎమ్మెల్యే జారే తో కలిసి భూమి పూజ చేసిన రెవెన్యూ, సమాచార మంత్రి పొంగులేటి

**అశ్వారావుపేట, జూన్ 06, ప్రజా జ్యోతి :** సమాజంలో సమానత్వం సాధించడానికి విద్యే ప్రధాన సాధనమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోనే ఉత్తమ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం అత్యాధునిక సదుపాయాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం అశ్వారావుపేట

మిగతా 2 లో...

# ఆరోగ్య కార్యక్రమాలు పటిష్టం చేయాలి

- డి ఎం అండ్ హెచ్ ఓ తుకారం రాథోడ్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 9,(ప్రజా జ్యోతి)** జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పటిష్టం చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారి తుకారం రాథోడ్ పలువురు వైద్యులను ఆదేశించారు, మంగళవారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్లతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ ప్రసవాలను పెంచడం, మాతృ శిశు ఆరోగ్య సేవలను మెరుగుపరచడం పై దృష్టి సారించాలని సూచించారు, యాంటీ మలేరియా, యాంటీ డయోరియల్, ఫ్రైడే డ్రై డే, హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాలను కొనసాగించాలన్నారు, ఈ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి జిల్లాలో వ్యాధులను నియంత్రణకు సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, టీబీ నోటిఫికేషన్ను పెంచడం, అనుమానిత ట్యూబర్ క్యూలోసిస్ కేసుల

మిగతా 2 లో...

# కిన్నెరసాని పర్యాటకులకు కొత్త అనుభూతి

- రూ.45 లక్షల వ్యయంతో మూడు సఫారీ వాహనాలు ఏర్పాటు.
- 8 కిలోమీటర్ల అభయారణ్య విహారంతో పర్యాటకులకు ప్రకృతి, వన్య ప్రాణుల వీక్షణకు అవకాశం.
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్‌గా సఫారీ ప్రారంభం.
- హాజరుకానున్న జిల్లా ప్రజా ప్రతినిధులు.



**పాల్వంచ, జూన్ 9, ప్రజాజ్యోతి:** తెలంగాణ వ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సమీపంలోని కిన్నెరసాని పర్యాటక కేంద్రం త్వరలోనే సందర్శకులకు మరో కొత్త అనుభూతిని అందించనుంది. పర్యాటకులు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ అడవి జంతువులను సమీపం నుంచి వీక్షించేలా అటవీశాఖ వినూత్నంగా సఫారీ సేవలను

మిగతా 2 లో...

## ఉత్తమవిద్యా కేంద్రంగా తెలంగాణ



(మొదటి పేజీ తరువాయి...)

నియోజకవర్గ కేంద్రంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన ఆధునిక తరగతి గదులు, డిజిటల్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాలు, వసతి గృహాలు వంటి అన్ని సౌకర్యాలు ఈ పాఠశాలలో కల్పించనున్నట్లు తెలిపారు. భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందించి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలతో మారుమూల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సైతం ఉత్తమ విద్య అందుతుందన్నారు. ఈ పాఠశాలలో 2300 మంది విద్యార్థులు విద్యను అభ్యసించే అవకాశం ఉందని ప్రతి విద్యార్థికి మంచి అవకాశాలు కల్పిస్తూ ఉన్నత విద్యను అందించడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్, రమేష్ పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని పర్యాటకులకు కొత్త అనుభూతి




(మొదటి పేజీ తరువాయి...)

అందుబాటులోకి తీసుకురానుంది. కిన్నెరసాని అభయారణ్యంలో సుమారు 8 కిలోమీటర్ల మేర సఫారీ మార్గాన్ని అభివృద్ధి చేసి, రూ.45 లక్షల వ్యయంతో మూడు సఫారీ వాహనాలను ఏర్పాటు చేసింది. ఈ సఫారీ సేవలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. వాస్తవానికి ఈ కార్యక్రమం మంగళవారం జరగాల్సి ఉండగా, ముఖ్యమంత్రి ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉండటంతో బుధవారం లేదా ఈ నెల 13వ తేదీన ప్రారంభించే అవకాశముందని ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (ఎఫ్‌డీఓ) బాబురావు తెలిపారు. సఫారీ సేవలు ప్రారంభమైన తర్వాత పర్యాటకులు కిన్నెరసాని అభయారణ్యంలో ప్రయాణిస్తూ అడవి వాతావరణాన్ని ఆస్వాదించడమే కాకుండా, జింకలు, అడవి పందులు, నెమళ్లు తదితర వన్యప్రాణులను సమీపం నుంచి వీక్షించే అవకాశం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి సఫారీ వాహనానికి ఒక గైడ్‌తో పాటు వాచర్లను నియమించనున్నట్లు తెలిపారు. ఎంతోకాలంగా కిన్నెరసాని అభయారణ్యంలో సఫారీ నిర్వహించాలని కోరుతున్న పర్యాటకుల ఆశలు త్వరలోనే నెరవేరనున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అటవీశాఖ జిల్లా అధికారులు పాల్గొననున్నట్లు ఎఫ్‌డీఓ వెల్లడించారు.

## రెండు తెలుగు రాష్ట్రాల నృత్య పోటీల బ్రోచర్ ఆవిష్కరణ




**ఇల్లందు, జూన్ 9, (ప్రజా జ్యోతి)** కీర్తిశేషులు బాల, సాయి జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమీ విబిసిసి యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14న ఇల్లందులోని సీనియర్ క్లబ్లో జరిగే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి నృత్య పోటీల బ్రోచర్ ను మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువ కళాకారులకు ఇటువంటి పోటీలు తమ ప్రతిభను చాటుకునేందుకు మంచి వేదికగా నిలుస్తారని తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ జూన్ 14వ తేదీ ఉదయం 9 గంటల నుండి పోటీలు ప్రారంభమవుతాయని, వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్ విభాగాల్లో జూనియర్, సీనియర్ కేటగిరిలతోపాటు సోలో, డ్యూయెట్ విభాగాలలో అవకాశం ఉంటుందన్నారు. పోటీదారులు తమ నృత్య గీతాలను పెన్ డ్రైవ్ లేదా మొబైల్ ఫోన్లో తీసుకురావాలని సూచించారు. క్లాసికల్ నృత్యానికి 5 నిమిషాలు, ఫోక్, వెస్ట్రన్ నృత్యాలకు 4 నిమిషాల సమయం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి విభాగంలో కనీసం 10 ఎంట్రీలు నమోదు అయితేనే బహుమతులు ప్రధానం చేయబడతాయని, విజేతల ఎంపికలో న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రంతో పాటు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. విజేతలకు ఆకర్షణమైన నగదు బహుమతులు ఉంటాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నృత్య కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు కదారి వెంకటేష్ 8374579497, 7989163958, బాల మాస్టర్ 9030099139 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డ్యాన్స్ మాస్టర్స్ శేఖర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాయనకు ఆహ్వానం అందించలేదా....?

- **యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకి ఇచ్చింది ఆయన శాఖ భూమే...**
- **అన్ని చేసిన ఆయనను మరువటం వెనుక ఆంతర్యం ఏమిటీ...?**
- **ప్రజల్లో, అభిమానుల్లో విస్తృత చర్చ**

**అశ్వారావుపేట, జూన్ 09, ప్రజాజ్యోతి :** నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించి రాజకీయ, సామాజిక వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. పాఠశాల స్థాపనకు అవసరమైన భూమిని తన శాఖ పరిధిలో నుంచి కేటాయించడంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నాయకుడికి కార్యక్రమానికి ఆహ్వానం అందలేదన్న ప్రచారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పాఠశాల ఏర్పాటుకు భూమి కేటాయింపు నుంచి వివిధ పరిపాలనా అంశాల వరకు ఆయన చేసిన కృషి విశేషమని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అలాంటి రాజకీయ దురంధరుడిని కార్యక్రమానికి దూరంగా ఉంచడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు ఆయన అనుచరులు, అభిమానుల నుంచి వ్యక్తమవుతున్నాయి. పాఠశాల ప్రారంభోత్సవం, శంకుస్థాపన వంటి కీలక కార్యక్రమాల్లో ఆయన పాత్రను విస్మరించారని కొందరు అభిప్రాయ పడుతున్నారు. రాజకీయ కారణాల వల్లే ఈ పరిణామం చోటుచేసుకుందా, లేక ఆహ్వాన ప్రక్రియలో ఏదైనా లోపం జరిగిందా అనే అంశంపై విస్తృత చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా ఈ ఘటన స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారటంతో కార్యక్రమానికి ఆహ్వానం అందకపోవడంపై అభిమానులు, అనుచరులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిన నాయకున్ని విస్మరించటం పట్ల పార్టీలో రాజకీయాలకతీతంగా స్థానికులు స్పందిస్తున్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలు పటిష్టం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

నుంచి సేకరించి పరీక్షలు నిర్వహించడం, నిర్ధారిత రోగులకు సకాలంలో మందులు అందించాలన్నారు, అదేవిధంగా రక్తపోటు ,బిపి ,షుగర్ పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించి అవసరమైన వారికి నిరంతర మందులు సరఫరా జరిగేలా చూడాలని ఆదేశించారు, అదేవిధంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి అనుమానిత కేసులను ఉన్నత స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించారు, పాలియేటివ్ కేర్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచిస్తూ అవసరమైన దీర్ఘకాలిక రోగులకు ఇంటివద్దనే సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు, అదేవిధంగా ప్రజలు ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు పాటించాలని, ప్రతిరోజు శారీరక శ్రమ చేయాలని సూచించారు, ఏ బి ఏ ఎస్ హాజరు విధానం, సమయపాలన ,ఫీల్డ్ స్థాయి సేవలు, నాణ్యత ఆరోగ్య కేంద్రాల పనితీరు వంటి అంశాలపై సమీక్షించారు, ప్రతి ప్రోగ్రాం అధికారి తమకు అప్పగించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని ,ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు, ప్రజారోగ్య సూచికలను మెరుగుపరచడానికి సమన్వయంతో పనిచేయాలన్నారు, ఈ సమావేశంలో వైద్యులు ప్రసాద్, సాయి కళ్యాణ్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రతాప్, దినేష్ ,హరీష్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



**ఇల్లందు, జూన్ 9, (ప్రజా జ్యోతి)** మండలంలోని మర్రిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మంజూరైన 33/11 కెవి నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి రెవెన్యూ స్థలాన్ని మంగళవారం ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము లు విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించారు. మర్రిగూడెం గ్రామంలో నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తిచేసి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్తి రమేష్, పోలారం ఉప సర్పంచ్ ధరావత్ చంద్రశేఖర్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చూసుకోండి



**ఇల్లందు, జూన్ 9, (ప్రజా జ్యోతి)** ఈనెల 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటం కోరారు. మంగళవారం ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఇల్లందు కోర్టు పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ లతో jari సమావేశంలో జడ్జి మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా అందరూ ఎస్. హెచ్ఓ లు బాధ్యతగా సహకరించి రాజీ పడదగిన కేసులను ఇరువర్గాల సమన్వయ పరిచి, ఆయా స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించి, పెద్ద మొత్తంలో కేసులు రాజీ పడే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపర్డెంట్ రామకృష్ణ, ఎస్. హెచ్ఓ లు, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురం భీమ్ విగ్రహావిష్కరణ





- **ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**చర్ల, జూన్ 09 :(ప్రజాజ్యోతి):** చర్ల మండలంలోని కేశపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన గిరిజన వీరుడు కొమురం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగా చర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి ఆహ్వానించారు.

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ సేవలను స్మరించుకుంటూ ఆయన గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. జల్–జంగల్–జమీన్ నినాదంతో గిరిజనుల అస్తిత్వ పరిరక్షణ కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు.అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొమురం భీమ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతి, సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని అన్నారు. మహనీయుల చరిత్రను భావితరాలకు పరిచయం చేయడంలో విగ్రహాలు, స్మారక చిహ్నాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పారు. యువత చరిత్రను తెలుసుకొని సమాజ సేవలో ముందుండాలని గొప్ప నాయకుల ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో గిరిజనులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొమురం భీమ్ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గిరిజన సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాపిడోను నియంత్రించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

- **జిల్లా ఎస్పీకి ఐఎన్‌టీయూసీ నేత కనకం సూరిబాబు వినతి**



**కొత్తగూడెం, జూన్ 9 ( ప్రజాజ్యోతి )** కొత్తగూడెం ప్రాంతంలో వేలాది మంది ఆటో డ్రైవర్ల జీవనోపాధికి గుదిబండగా మారిన రాపిడో సేవలను నియంత్రించి ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ అనుబంధ ఆటో యూనియన్ నాయకులు మంగళవారం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) రోహిత్ రాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఐఎన్‌టీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కనకం సూరిబాబు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు ఎస్పీ కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కనకం సూరిబాబు మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో రాపిడో సేవలు విస్తృతంగా పెరగడంతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు, రుణ భారం, కుటుంబ పోషణ బాధ్యతలతో సతమతమవుతున్న ఆటో కార్మికుల పరిస్థితి రాపిడో సేవల కారణంగా మరింత దయనీయంగా మారిందన్నారు. గతంలో ఇంధన వ్యయాలు పోగా రోజుకు రూ.600 నుంచి రూ.800 వరకు ఆదాయం లభించేదని ప్రస్తుతం అది రూ.400 నుంచి రూ.500 మధ్యకే పరిమితమైందని తెలిపారు. దీంతో రోజువారీగా రూ.200 నుంచి రూ.300 వరకు ఆదాయం తగ్గిపోయి కుటుంబ అవసరాలు తీర్చడం, పిల్లల విద్యాభ్యాస ఖర్చులు భరించడం, వాహనాల మరమ్మతులు నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందన్నారు. కొంతమంది ఆటో డ్రైవర్లు కూడా ఉపాధి కోసం రాపిడో సేవల్లో చేరుతున్నప్పటికీ అందులోనూ ఆశించిన స్థాయిలో ఆదాయం లేకపోవడంతో తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాపిడో వాహనాలు సంబంధిత రవాణా నిబంధనలు, అనుమతులు, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నడుస్తున్నాయా లేదా అన్న అంశంపై జిల్లా పోలీసులు, రవాణా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆటో కార్మికుల జీవనోపాధిని పరిరక్షించే దిశగా ప్రభుత్వం, సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని రాపిడో సేవల నిర్వహణపై సమగ్ర పరిశీలన జరిపి అవసరమైన నియంత్రణ చర్యలు అమలు చేయాలని ఎస్పీకి సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చల్లంగి శ్రీనివాస్, గంగులు, సుధాకర్, ఆటో యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## వర్తక సంఘం అండగా రాజేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

**పినపాక,జూన్ 9(ప్రజాజ్యోతి )** పినపాక మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పులపగిరి రాజేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం అండగా నిలిచింది. వర్తక సంఘం అధ్యక్షుడు గుండు సురేష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు రూ.10,000 నగదు ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యాన్ని రాజేష్ భార్య దేవకికి స్థానిక సర్పంచ్ అనిత చేతుల మీదుగా అందజేశారు. ఇటీవలే భర్తను కోల్పోవడం, కుమారుడు దివ్యాంగుడు కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి మానవతా దృక్పథంతో ఈ సహాయం అందించినట్లు వర్తక సంఘం ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు కమలాకర్, సలహాదారులు వెన్న భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ వెలదండి లక్ష్మణరావు, గంజాయి మురళి, మోహన్‌రావు, డాక్టర్ రాంబాబు, జాడి మహేష్, వేణుగోపాల చారి, గోల్డ్ షాప్ లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



**ఇల్లందు, జూన్ 9, (ప్రజా జ్యోతి)** మండలంలోని మర్రిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మంజూరైన 33/11 కెవి నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి రెవెన్యూ స్థలాన్ని మంగళవారం ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము లు విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించారు. మర్రిగూడెం గ్రామంలో నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తిచేసి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్తి రమేష్, పోలారం ఉప సర్పంచ్ ధరావత్ చంద్రశేఖర్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దళారుల మాటలు నమ్మొద్దు

- **కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు**



**చర్ల, జూన్ 09 :(ప్రజాజ్యోతి ):** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పలు అంశాలను వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పేరుతో కొందరు దళారులు, మధ్యవర్తులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డబ్బులు వసూలు చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఇల్లు మంజూరు చేయిస్తామని చెప్పి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారి మాటలను నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు చెల్లింపులు చేయవద్దని ప్రజలకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, అర్హత ప్రమాణాలు అధికారుల పరిశీలన ఆధారంగానే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ సిఫార్సులు, వ్యక్తిగత పరిచయాలు లేదా డబ్బులు చెల్లించడం ద్వారా ఇళ్ల మంజూరు సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నిజమైన అర్హులను గుర్తించి వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, సామాజిక మాధ్యమాలు లేదా వ్యక్తుల ద్వారా వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ఇళ్ల మంజూరు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు, మండల స్థాయి అధికారులు లేదా ప్రజాప్రతినిధులను సంప్రదించాలని కోరారు.ఇల్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వ్యక్తుల గురించి సమాచారం ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పేద ప్రజల అవసరాలను దోపిడీ చేసే వారికి ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్ష చూపదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని కుటుంబాలకు గృహ భద్రత కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని విజయ్ నాయుడు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించి, దళారుల మోసాల నుంచి అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఇసుక ర్యాంపుల... ఇంద్రజాలం

- జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు కాగితాలకే పరిమితం
- ఆదివాసీల అమాయ కత్వమే పెట్టుబడి
- గిరిజనుల పొట్ట కొడుతూ కోట్లు గడిస్తున్న బడాబాబులు
- కానరాని సీసీ కెమెరాలు, వే బ్రిడ్జిలు మాయం
- యథేచ్ఛగా బినామీ బడాబాబుల ఘరానా దోపిడీ
- అధికారులు ఎందుకు చూసీ చూడనట్లు ఉంటున్నారు...?

**గోదావరి తీరం వెంబడి వెలసిన ఇసుక ర్యాంపులు నేడు 'దోపిడీ కేంద్రాలు'గా మారాయి. "గిరిజన సొసైటీల ద్వారా ఉపాధి" అనే పేరుతో ప్రారంభమైన ఈ ర్యాంపులు, ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని బినామీ కాంట్రాక్టర్లు కోట్లు గడించే అడ్డాలుగా మార్చుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక ర్యాంపుల వద్ద సీసీ కెమెరాలు మరియు వే బ్రిడ్జిలు ఉండవలసిన అవసరం ఉంది. కానీ ఇసుక ర్యాంపు కేంద్రాలలో సీసీ కెమెరాల జాడే లేకాపాయే. వే బ్రిడ్జిల ఆచూకీ కానరాక పాయే. ప్రభుత్వ నిబంధనలన్నీ కాగితాలకే పరిమితం కాగా, క్షేత్రస్థాయిలో మాత్రం ఇసు కాసురుల రాజ్యం నడుస్తోంది. దోచుకో... దాచుకో... అన్న చందంగా ప్రభుత్వ నిబంధ నలను తుంగలో తొక్కుతూ ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇసుక ర్యాంపుల ఇంద్రజాలంతో బినామి బడాబాబులు రాజ్యమేలుతూ... కోట్లకు పడ గలెత్తుతున్న పరిస్థితి కళ్ళకు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.**

● మణుగూరు, ప్రజాజ్యోతి

జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జిటి) ఆదేశాల ప్రకారం డీసిల్టింగ్ అంటే నదులు, రిజర్వాయర్లు, చెరువుల్లో పేరుకుపోయిన పూడిక మట్టిని తొల గించి నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచడం. దీని నుండి వచ్చే ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచేం దుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రత్యేక విధానాన్ని తీసుకొ చ్చింది. దీని ద్వారా వినియోగదారు లకు ఇసుకను తక్కువ ధరకు పంపిణీ చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఇసు కను నిల్వ చేయడం, ఇతర రాష్ట్రాలకు తరలించడం, భవన నిర్మాణం కాకుండా ఇతర అవసరాలకు వాడు కోవడం నిషేధం.

ప్రభుత్వ విధానం మంచిదే, పూడిక తీసి నీటి నిల్వ పెంచడం తక్కువ ధరకు ఇసుకను ఇవ్వడం. కానీ క్షేత్ర స్థాయిలో బినామీ కాంట్రాక్టర్లు, అధి కారుల అలసత్వం వల్ల నిబంధనలు కాగితాలకే పరిమితమవుతుండ టంతో బినామీ బడా బాబుల ఇసుక ర్యాంపుల ఇంద్రజాలం రాజ్యమేలు తోంది. తెలంగాణ ప్రభుత్వం కొత్త ఇసుక పాలసీ 2024 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఇసుక విధానం అవినీతిగా మారిందని అన్ని స్థాయిలో అక్రమా లకు నిలువుటద్దంగా మారిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే హెచ్చరిస్తూనే ఉన్నారు.

అయినా కూడా ఇసుక బడా బాబులు వాటిని ఏ మాత్రం పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుకను అందిస్తూనే ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేలా చేయాల్సిన అవసరం ఉంది. కానీ దానికి విరుద్ధంగా ఇసుక ర్యాంపుల్లో భారీ యంత్రాలను పెట్టి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ ఆదాయానికి గండికొ డుతూ ఇసుకాసురులు కాసులు దండుకుంటున్నారు. ఐదవ షెడ్యూల్ ఏరియాలో ఇసుక తవ్వకం, అమ్మకం వంద శాతం స్థానిక గిరిజన సహకార సొసైటీలకే హక్కు కలిగి ఉంటుంది. ఏ ర్యాంపుల్లో ఎంత ఇసుక తవ్వాలో గ్రామసభ తీర్మానం చేయాల్సి ఉంది. ఇసుక ర్యాంపుల్లో స్థానిక ఆదివాసీలు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను లోడింగ్ చేసి స్టాక్ పాయింట్ కి తరలించాలనేది ప్రభుత్వ నిబంధన. దాని ద్వారా అక్కడి ప్రజలు ఆర్థికంగా బలపడటా నికి అవకాశాలు ఉంటాయి. కానీ అదే ప్రదేశంలో గోదావరి మధ్యలో భారీ యంత్రాలను పెట్టి ఇసుకను ప్రోక్లైన్, జెసిబీల ద్వారా లారీలకు లోడింగ్ చేయడం వలన అక్కడి ఆదివాసీలు ఉపాధి కోల్పోతున్నారు. జెసిబి, ప్రోక్లైన్, భారీ యంత్రాలతో ఇసుక తవ్వడం నిషేధం అయినప్పటికీ బినామీ బడా కాంట్రాక్టర్లు అధికారుల కనుసన్నల్లోనే ఇసుక తోలకాలు నిర్వ హించడం పరిపాటిగా మారిపో యింది. డీసిల్టింగ్ పేరుతో ప్రారంభ మైన ఇసుక ర్యాంపులు నేడు బినామీ లకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి.

### ››› ఆదివాసీల అమాయకత్వమే బినామీల పెట్టుబడి

ఇసుక ర్యాంపుల దందా మొత్తం 'అమాయకత్వం' అనే పెట్టుబడితో నడుస్తోంది. హైదరాబాద్, ఖమ్మం నుండి వచ్చిన బడా కాంట్రాక్టర్లు స్థానిక గిరిజనులతో ఒక సొసైటీ పెట్టిస్తారు. సొసైటీ సభ్యులకు తులమో ఫలమో ఆశ చూపి వారిని వలలో వేసుకొని సంతకాలు పెట్టించు కుంటారు. అంతే... ఇదే అదునగా చేసుకొని ర్యాంపు పర్మిషన్లు తీసుకుని అందులో భారీ యంత్రాలతో ఇసు కను ఇతర ప్రాంతాలకు తరలించ డంతో కోట్ల రూపాయలను దండుకో వడం జరుగుతుంది. ప్రభుత్వ నిబంధ నల ప్రకారం ర్యాంపులో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను డంపింగ్ చేయాలి. దాని ద్వారా అక్కడి కూలీలకు ఉపాధి దొరుకుతుంది. కానీ బినామీ బడాబా బులు కూలీల పొట్ట కొడుతూ, నడి గోదావరిలో భారీ యంత్రాలను జెసిబి, ప్రోక్లైన్ లతో భారీ ఎత్తున లారీ లకు లోడింగ్ చేస్తూ తరలించడం చట్ట విరుద్ధమైన పని.

టిజిఎండిసి అధికారుల పర్యవేక్షణ లోనే ఇదంతా జరుగుతున్న తీరు చూస్తుంటే ఎవరైనా ముక్కు మీద వేలు వేసుకోవాల్సిందే, లెక్కలు అన్నీ బినామీ కాంట్రాక్టర్‌వే. ర్యాంపు దగ్గర సొసైటీ సభ్యులను ఒడ్డు మీద ఉంచి ఎవరైనా ఇసుక ర్యాంపు పర్యవేక్షణకు వెళ్ళితే వారిని గోదావరిలోకి వెళ్లనీయ కుండా చూసేందుకే సొసైటీ సభ్యుల పని. నెలకు కోటి రూపాయల టర్నో వర్ జరిగే ర్యాంపులో గిరిజనుడికి మిగిలేది చిల్లర. "సొసైటీ మనదే కదా, మనకే లాభం" అనే భ్రమలో గిరిజను లను ఉంచి, వారి పేరుతోనే వారి సంప దను దోచుకుంటున్నారు.

ఇది ఆదివాసీల అమాయకత్వాన్ని, నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని ఆర్థిక నేరానికి పాల్పడుతున్న బినామీ బడాబాబులు.

### ››› గిరిజనుల పొట్ట కొడుతూ కోట్లు గడిస్తున్న బడాబాబులు

పెసా చట్టం స్ఫూర్తి ప్రకారం ఇసుక ర్యాంపు లాభం 100 శాతం గిరిజన సొసైటీకే దక్కుతుంది, అది ఆ గ్రామ అభివృద్ధికి చెందాలి. కానీ జరుగుతు న్నది బినామీల పరం అవుతుంది. ఒక ర్యాంపు నుండి రోజుకు సగటున 100 లారీల ఇసుక తరలుతోంది. ఒక్కో లారీని బిల్లులు లేకుండా రూ. 40 వేలకు అమ్ముతున్నారు. అంటే రోజుకు రూ. 40 లక్షలు, నెలకు రూ.12 కోట్ల వ్యాపారం నడుస్తుంది. ఇందులో ప్రభుత్వానికి సీనరేజ్, రాయల్టీ కింద చెల్లించాల్సిన రూ. 8 లక్షలు కూడా ఎగవేస్తున్నారు.

గిరిజనులకు మిగిలేది శూన్యం, సభ్యు లకు సంక్రాంతికి, దసరాకు 5 వేలు మాత్రమే. మొత్తం 12 కోట్ల వ్యాపా రంలో గిరిజనులకు అందేది లక్ష రూపాయలు కూడా ఉండదు.

గిరిజనుల పొట్ట కొట్టి, వారి నోటి కాడి బుక్కను లాక్కొని బినామీ బడాబా బులు కోట్లు గడిస్తున్నారు. ఇసుక ర్యాంపులు గిరిజనులకు ఉపాధి కేంద్రాలు కావాలి, కానీ నేడు బినా మీల దోపిడీ కేంద్రాలుగా మారాయి. ఆదివాసీల అమాయకత్వం బడాబా బులకు వరంగా మారింది. సీసీ కెమెరా పెట్టని, వే బ్రిడ్జి వేయని ర్యాంపు అంటే దొంగలకు బీరువా తాళాలు ఇచ్చినట్లే. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెర వకపోతే, గోదావరి గర్భం ఖాళీ అవు తుంది. గిరిజనుల బతుకులు బుగ్గిపాలు అవుతాయి.

### ››› ఇసుక ర్యాంపుల్లో సీసీ కెమెరాల జాడెక్కడ ..?

నిబంధనల ప్రకారం ప్రతి ఇసుక ర్యాంపు వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయిం ట్లలో సీసీ కెమెరాలు తప్పనిసరి. 30 రోజుల రికార్డింగ్ బ్యాకప్ ఉండాలి. జిల్లా మైనింగ్ కార్యాలయం నుండి ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలి.

కానీ మణుగూరు మండలంలోని ర్యాంపుల్లో కెమెరాలే లేవు, ఉన్నా కూడా అవి పని చేయవు.

డమ్మీ కెమెరాలు పెట్టి అధికారుల కళ్లు కప్పుతున్నారు. కెమెరాలు ఉంటే రోజుకు ఎన్ని లారీలు వస్తున్నాయి, రాత్రి వేళ తవ్వకాలు జరుగుతు న్నాయా లేదా అని తేలిపోతుంది. ఆధారాలు దొరకకుండా ఉండేందుకే కెమెరాలను ఉద్దేశపూర్వకంగా ఏర్పాటు చేయడం లేదు. "కెమెరా పాడైంది" అనేది వాళ్లు చెప్పే సాకు.

### ››› వే బ్రిడ్జిల ఆచూకీ లేక పాయే

ఇసుక దందాకు గుండెకాయ లాంటిది వే బ్రిడ్జి. లారీలో ఎంత ఇసుక ఉంది, ప్రభుత్వానికి ఎంత రాయల్టీ కట్టాలి అనేది వే బ్రిడ్జి మీద తూకం వేస్తేనే తెలుస్తుంది. ప్రతి ర్యాంపుకు అనుబంధంగా ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జి ఉండాలి. దానిని మైనింగ్ శాఖ సర్వర్‌కు అనుసంధానం చేయాలి. కానీ మణుగూరులో ఒక్క ర్యాంపు వద్ద కూడా వే బ్రిడ్జిలు లేకపోవడం శోచ నీయం. కొన్ని చోట్ల ఉన్నా వాటిని పూర్తిగా తొలగించేశారు. వే బ్రిడ్జి లేక పోవడం వల్ల 10 టన్నుల సామర్థ్యం ఉన్న లారీలో 25 టన్నుల ఇసుక నింపి తరలిస్తున్నారు.

ప్రభుత్వానికి 10 టన్నులకు మాత్రమే బిల్లు చూపిస్తున్నారు. దీంతో 15 టన్నుల ఇసుక సొమ్ము నేరుగా బినామీ కాంట్రాక్టర్ జేబులోకి వెళ్తోంది. వే బ్రిడ్జి లేకపోవడమే ఈ దోపిడీకి ప్రధాన కారణం.

### ››› యంత్రాంగం ఎందుకు చూసీ చూడనట్లు ఉంది

సీసీ కెమెరా లేదు, వే బ్రిడ్జి లేదు, గ్రామ సభ అనుమతులు సరిగా లేవు. ఇన్ని ఉల్లంఘనలు కళ్లెదుటే కనిపిస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకో వడం లేదు? ఎందుకు అంటే అంటన ట్టుగా చోద్యం చూస్తూ మిన్నకుంటు న్నారు అని పలువురు ఆదివాసి సంఘాల నాయకులు, గిరిజనులు బహిరంగంగానే పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి లారీకి, ప్రతి నెలకు 'మామూళ్లు' అందుతున్నాయి. నిఘా వ్యవస్థను పని చేయనివ్వకుండా దోపిడీకి సహకరిస్తే వచ్చే 'వాటా' అధికారుల నోరు మూయిస్తోందని మేధావి వర్గాలు అభి ప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నిబంధనలను ఉల్లంఘించడం, యంత్రాలతో తవ్వడం, అధికారులకు ముడుపులు ఇవ్వడం ఇదొక వ్యవ స్థీకృత దోపిడీగా మారింది. సీసీ కెమెరా, వే బ్రిడ్జి లేని ర్యాంపులను తక్ష ణమే సీజ్ చేయాలని ప్రజలు కోరుతు న్నారు.

గ్రామ సభకు పూర్తి అధికారాలు ఇచ్చి దోషులపై పీడీ యాక్ట్ కేసులు పెడితేనే గిరిజనులకు న్యాయం జరుగుతుం దని లేకుంటే గోదావరి గర్భం ఖాళీ అవ్వడంతో పాటు గిరిజనుల బతు కులు బుగ్గిపాలు కావడం ఖాయం.







# పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- పబ్లిక్ అర్బన్ పార్క్ తో ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం అందు తుంది... రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగు లేటి
- ప్రజల ఆకాంక్షల మేరకు ఈ ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది
- నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం... జారే ఆదినా రాయణ, అశ్వారావు పేట శాసనసభ్యులు






**అశ్వారావుపేట, జూన్ 09, ప్రజా జ్యోతి :** పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడంలో పబ్లిక్ అర్బన్ పార్కులు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. అశ్వారావుపేటలో మంగళవారం పబ్లిక్ అర్బన్ పార్క్ అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి తో కలిసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పార్కులు, రహదారులు, తాగునీటి సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో అశ్వారావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# 55వ డివిజన్ అభివృద్ధిపై ప్రజలతో ముఖాముఖి





- కోతులు, వీధికుక్కలను వెంటనే పట్టుకోవాలని తీర్మానం
- డ్వాక్రా మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయాలని కార్పొరేటర్ సింగర హరిహరన్ పిలుపు



**కొత్తగూడెం, జూన్ 9 ( ప్రజాజ్యోతి )** కొత్తగూడెం మున్సిపాలిటీ 55వ డివిజన్ పరిధిలోని కూలీ లైన్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వార్డు సభ ప్రజల విశేష స్పందన మధ్య విజయవంతంగా జరిగింది. స్థానిక సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజా భద్రత వంటి అంశాలపై సభలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ సింగర హరిహరన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, సామాజిక భద్రతా పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి తదితర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి నెల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి బ్లీచింగ్ పౌడి, దోమల మందు చల్లడంతో పాటు కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### కోతులు, కుక్కల బెడదపై ఆందోళన

వార్డులోని బస్తీలు, నివాస ప్రాంతాల్లో కోతులు, వీధికుక్కలు చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయని స్థానికులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న వార్డు సభ, కోతులు మరియు వీధికుక్కలను తక్షణమే పట్టుకునేలా మున్సిపల్ యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

### డ్వాక్రా మహిళలకు చీరల పంపిణీ

సభ అనంతరం డివిజన్ పరిధిలోని డ్వాక్రా గ్రూపుల మహిళా సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వ మహిళా సాధికారత కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యుడు వై. శ్రీనివాసరెడ్డి, డివిజన్ స్పెషల్ ఆఫీసర్ సురేష్, వార్డు ఆర్‌పీ మీరాబాయి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రావుల నాగేందర్, మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, డ్వాక్రా సంఘాల సభ్యులు, వార్డు పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జీలుగు పంటల సాగుతో భూసారం పెరుగుతుంది

- అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు



**పిన పాక , జూన్ 9 ( ప్రజాజ్యోతి)** జీలుగు పంటల సాగుతో భూసారం పెరుగుతుందని అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అన్నారు. పినపాక మండలం ఉప్పాక గ్రామం లో, నిర్వహించిన రైతు సమావేశంలో పినపాక వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. జీలుగు పంటలను సాగు చేయడం వల్ల భూసారం పెరగడంతో పాటు నేలలో సేంద్రియ పదార్థాల శాతం మెరుగుపడుతుందని తెలిపారు. పంటల మార్పిడి విధానంలో జీలుగు పంటలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ వ్యవసాయం చేయాలని, వ్యవసాయ శాఖ అందిస్తున్న సలహాలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని వెంకటేశ్వర్లు కోరారు. సమావేశంలో గ్రామ రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళకు ఇసుక ఇబ్బందులు సృష్టించడం సరైంది కాదు. న్యూ డెమోక్రసీ



**గుండాల. జూన్ 9, (ప్రజాజ్యోతి )** ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తోలుకునే ఇబ్బందులు సృష్టించడం సరైనది కాదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కోరం సీతారాములు అన్నారు మంగళవారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తోలుకుంటే, పోలీసు, రెవిన్యూ, ఫారెస్ట్ శాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేయడం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని, ఉన్న ఇల్లును షెడ్డును గుడిసెను కూలగొట్టుకొని మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇల్లు కట్టుకుందాం అంటే ఇసుక పేరుతో అధికారులు నాన్న ఇబ్బందులు గురిచేస్తున్నారని, దీంతో ఇందిరమ్మ ఇల్లు నిలిచిపోయాయని లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు ఇందిరమ్మ పిల్లకు ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక కొరత లేకుండా పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఎలాంటి ఆటంకాలు లేకుండా ఇసుక తోలుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణ, పెండేకట్ల పెంటన్న, పాయం ఎల్లన్న, బానోతు లాలు, మోకాళ్ళ బుచ్చయ్య అరుణ్ సమ్మయ్య, దూకి శేఖర్, పాయం సారయ్య ఈసం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన డోజర్

- కుమారుడు మృతి.. తండ్రికి గాయాలు



**బూర్గంపహాడ్, జూన్ 9 (ప్రజా జ్యోతి):** ద్విచక్రవాహనాన్ని డోజర్ ఢీకొనగా కుమారుడు మృతిచెందగా తండ్రికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని సారపాక చందు బజార్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం పాత సారపాకకు చెందిన చెలికాని ప్రవీణ్, గణేష్ లు తండ్రీకొడుకులు చందు బజార్లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతుండగా మోతే పట్టీనగర్ వైపు నుంచి వస్తున్న డోజర్(బుల్) ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చెలికాని గణేష్(15) అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి ప్రవీణ్ కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు. మృతుడి బాబాయ్ చెలికాని లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



- భవిష్యత్తు అంతా గులాబీ మయమే
- భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావుల పల్లి రాంప్రసాద్

**భద్రాచలం టౌన్, జూన్ 9 , ప్రజాజ్యోతి** రాష్ట్రంలో ప్రభుత్వ పాలనపై ప్రజలు విసుగు చెందారని, భవిష్యత్తు అంతా రాష్ట్రంలో గులాబిమయం కానుందని , పార్టీని నిర్మాణ పరంగా ముందుకు తీసుకుపోయి భవిష్యత్తుకు బాటలు వేయాలని భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని, భద్రాచలంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో నిజమైన పేదలకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పోరాడుతుందన్నారు. ప్రజా సమస్యలపై ప్రతి వార్డులో కమిటీ వేసి పోరాటానికి ముందుకు రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి ప్రతి వార్డులో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ ప్రజలతో మమేకమై పనిచేయాలని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ, సీనియల్ నాయకులు కోటగిరి ప్రభోడ్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, అకోజు సునీల్ కుమార్, కోల్లం జయ ప్రేమ కుమార్, ఉతా రమేష్, రేపాక ఘూర్ణచంద్రరావు, గోసుల శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుల విముక్తి కోసం బిర్సా ముండా చేసిన త్యాగాలు మరువలేనివి

- భద్రాచలం ఆదివాసీ సమితి నాయకులు పాయం రవి వర్మ




**భద్రాచలం టౌన్ , జూన్ 09, ప్రజాజ్యోతి,** గిరిజన వీరుడు బిర్సాముండా గిరిజనుల విముక్తి కోసం బ్రిటీషు వారితో పోరాడిన త్యాగాలను ఆదివాసీలు ఎప్పటికీ గుండెల్లో పెట్టుకుంటారని భద్రాచలం ఆదివాసీ సమితి నాయకులు, న్యాయవాది పాయం రవివర్మ పేర్కొన్నారు. భద్రాచలంలోని మార్కెట్ సెంటర్లోని ఐటీడీఏ కాంప్లెక్సులో బిర్సాముండా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటంకు పూలమాలలు వేసి ఆదివాసీ నాయకులు నివాళ్లర్పించారు. అనంతరం పాయం రవిరవ్మ మాట్లాడుతూ మహా తిరుగుబాటు పేరుతో జార్కండ్ రాష్ట్రంలో ఒరాన్ తెగలను ఏకం చేసి చేసిన ఉద్యమం బ్రిటీషు సామ్రాజ్యాన్ని కదిలించిందన్నారు. అడవులు, నీరు, భూమిపై గిరిజనులకే సర్వ హక్కులు ఉన్నాయని చాటి చెప్పారని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కుల కోసం బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సాముండాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ, కుంజా ధర్మాతో పాటు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ గుట్టను తొలిచేస్తూ...

# పంచాయతీ ట్రాక్టర్ తో మట్టి అక్రమ రవాణా





**టేకులపల్లి,జూన్10, ప్రజాజ్యోతి:** మండలంలోని గోలియా తండా పంచాయతీ తడకలపూడి రోడ్డు ఒంటిబోడు సమీపంలో నిబంధనలు తుంగలో తొక్కుతూ ఫారెస్ట్ గుట్టను తవ్వి మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న ఉదంతం వెలుగుచూసింది. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 1500 క్యూబిక్ మీటర్ల వ్యవసాయ పొలాల గ్రావెల్ రోడ్డు నిర్మాణం కోసం సాక్షాత్తు ఉపాధి కూలీల చేతనే ఫారెస్ట్ గుట్టను తవ్విస్తుండడం గమనార్హం. అటవీ శాఖ అనుమతులు తప్పనిసరనే కనీస నిబంధనను విస్మరించి, సాక్షాత్తు ఫారెస్ట్ కార్యాలయం సమీపంలోనే ఈ మట్టి తవ్వకాల పర్వం గుట్టుచప్పుడు కాకుండా సాగుతుండడం ఇక్కడి అధికారుల నిఘా వైఫల్యానికి అద్దం పడుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫారెస్ట్ గుట్టలను తవ్వడం పూర్తిగా చట్టవిరుద్ధమైనప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధులు, యంత్రాంగం దీనిని ఏమాత్రం పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమాలు అంతటితో ఆగకుండా.. గ్రామాల్లో చెత్తను సేకరించి పారిశుద్ధ్య నిర్వహణకు మాత్రమే ఉపయోగించాల్సిన గ్రామపంచా



యతీ ట్రాక్టర్ ను ఇక్కడ మట్టి రవాణాకు ఉపయోగిస్తూ నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు. నియమాల ప్రకారం ప్రైవేట్ ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించాల్సి ఉండగా, పంచాయతీ వాహనాన్ని వినియోగించడంపై సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమ వుతున్నాయి. అంతేకాకుండా, తవ్విన మట్టిని కేవలం మంజూరైన గ్రావెల్ రోడ్డు పనులకే వాడాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా స్థానిక ఇళ్లకు,ఇతర అవసరాలకు కూడా తరలిస్తున్నట్లు పక్కా సమాచారం ఉంది. ఈ వ్యవహారంపై ఉపాధి హామీఈసీ తిరుపతిని వివరణ కోరగా ఫారెస్ట్ అనుమతి తీసుకోవాలని తాము ముందే సర్పంచ్,కార్యదర్శులకు సూచించామని తెలిపారు.ఉపాధి హామీలో మంజూరైన రోడ్డు కోసమే మట్టిని తరలిస్తున్నామని, ఇళ్లకు లేదా కమర్షియల్ అవసరాలకు వాడకూడదని స్పష్టం చేశారు. వేరే ప్రైవేట్ ట్రాక్టర్లు అందుబాటులో లేనందునే పంచాయతీ ట్రాక్టర్ ను ఏర్పాటు చేశామని, దీనికి సంబంధించిన బిల్లులను ఉపాధి హామీ పథకం నుండి గ్రామ పంచాయతీ ఖాతాలోనే జమ చేస్తామని ఆయన సమర్థించుకునే ప్రయత్నం చేశారు.అయితే, ఈ విషయమై మరింత క్లారిటీ తీసుకునేందుకు గోలియా తండా పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా ఆయన స్పందించకపోవడం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ తవ్వకాలు, రవాణాపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- 36వ డివిజన్‌లో బోరింగ్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు.
- గట్టాయిగూడెం తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన బోరింగ్ డ్రిల్లింగ్ పనులకు శ్రీకారం.



**పాల్వంచ, జూన్ 9, ప్రజాజ్యోతి:** 36వ డివిజన్ పరిధిలోని గట్టాయిగూడెం ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన బోరింగ్ డ్రిల్లింగ్ పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గట్టాయిగూడెం ప్రాంత ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కార్పొరేషన్ ద్వారా బోరింగ్ మంజూరు చేయించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకట రత్నం, చంద్ర వీరయ్య, పట్టా వీరకుమార్, వీరమాచినేని నరేష్, ముల్లపాటి శ్రీకాంత్, పైడిపల్లి మహేష్, కార్పొరేషన్ సిబ్బంది జాకీర్ పాషా, త్రిదేవ్ తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా లో తప్పడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన భద్రాచలం గ్రామపంచాయతీ పాలక మండలి



**భద్రాచలం టౌన్ , జూన్ 09 , ప్రజాజ్యోతి** సామాజిక మాధ్యమల్లో మా అనుమతి లేకుండా ఫోటోలు పెట్టి, మా పాలకమండలి 6 నెలల పరిపాలనపై దుష్ప్రచారం చేస్తూ, అభ్యంతరకరమైన కామెంట్లు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భద్రాచలం గ్రామపంచాయతీ పాలకమండలి మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులుగా తమకు గౌరవ మర్యాదులన్నాయని, కాని గత కొన్ని రోజులుగా ఓ సామాజిక మాద్య ప్లాట్‌ఫాంలో మా అనుమతి లేకుండా మా ఫోటోలను పోస్ట్ చేశారు. గడిచిన ఆరు నెలల పరిపాలనపై ఓటింగ్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించేలా, మహిళా వార్డు సభ్యురాలి వ్యక్తిగత విషయాలు కూడా పోస్ట్ చేసే డిలీట్ చేయటం జరిగిందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మా రాజకీయ ప్రతిష్టకు భంగం కలిగించేలా అందులో పోస్టులు పెట్టారని, అంతేకాకుండా ఆ పోస్ట్ కింద కొంతమంది వ్యక్తులు మమ్మల్ని వ్యక్తిగతంగా దూషిస్తూ, అత్యంత అభ్యంతరకరమైన కామెంట్లు పెడుతున్నారన్నారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# దశాబ్దాల కల సాకారం

- - రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు పరిశీలించిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు
- - ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఎమ్మెల్యే పాయం
- - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు : పీరినాకి నవీన్



**మణుగూరు, జూన్ 09 (ప్రజాజ్యోతి ):** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో మణుగూరు బస్ డిపో నుండి కూనవరం రైల్వే గేట్ వరకు చేపట్టిన రహదారి విస్తరణ మరియు ఆధునిక సెంట్రల్ లైటింగ్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, దీంతో సమితిసింగారం ప్రజల దశాబ్దాల కల సాకారమైందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం సమితిసింగారం పంచాయతీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులతో క్షేత్రస్థాయిలో పరిశీలించామని తెలిపారు. ఈ సందర్భంగా పీరినాకి నవీన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, అభివృద్ధిని కార్యరూపంలో చూపిస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే ధృఢ సంకల్పంతో ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు. అభివృద్ధి పనులు కేవలం రహదారి నిర్మాణానికే పరిమితం కాకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనుల ద్వారా పరిసర గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వ్యాపార, రవాణా రంగాలకు కూడా కొత్త ఊపు రానుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పనుల పురోగతిని సమీక్షిస్తూ, నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరే విధంగా అత్యుత్తమ ప్రమాణాలతో పనులు పూర్తి అయ్యే దశకు చేరుకుంటున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ ప్రాంతాలకు పట్టణ స్థాయి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని చెప్పారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న తమ ప్రధాన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూన్న ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మాదాడి రాజేష్, రహీం పాషా, కోలపిన్ని మానస, కృష్ణవేణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్‌రెడ్డి, జీవి, యాకుబ్ అలీ, కొమరం రామ్మూర్తి, సాంబశివరావు, కుమార్, చలపతి రావు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**భద్రాచలం టౌన్, జూన్ 9, ప్రజాజ్యోతి** భద్రాచలంలోని బ్రిడ్జి రోడ్డులో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో మంగళవారం స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చన, హారతులు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని కొబ్బరికాయలు, పండ్లు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# కొండంగలబోడు గ్రామంలో ఘోరం

- భూ గొడవల నేపథ్యంలో దంపతులపై,వారి కుమారుడిపై కర్రలు,రాళ్లతో విచక్షణారహితంగా దాడి
- భార్యాభర్తలకు,కుమారుడికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు జర్పుల రామి





**టేకులపల్లి, జూన్09, ప్రజాజ్యోతి:** భూగొడవల మనస్తాపంతో ఓదంపతులపై,తల్లిదండ్రులను కాపాడబోయిన కుమారుడిపై కొందరు వ్యక్తులు కర్రలు, రాళ్లతో విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన టేకులపల్లి మండలం కొండంగలబోడు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.ఈ దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.బాధితులుస్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..కొండంగల బోడు గ్రామానికి చెందిన జర్పుల రామి,రాంజీ దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు.వీరికి అదే గ్రామానికి చెందిన జర్పుల హథీరామ్‌తో గత ఆరేళ్లుగా భూమి విషయమై వివాదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో గ్రామంలోని పెద్దల సమక్షంలో భూ గొడవల విషయమై మాట్లాడుతుండగా జర్పుల హీరాలాల్ అనే వ్యక్తి అకస్మాత్తుగా అడ్డుపడి గొడవకు దిగాడు. అనంతరం మధ్యాహ్నం 1:30గంటల సమయంలో పెద్దల ఎదుటే హీరాలాల్ తన ద్విచక్ర వాహనాన్ని మానవత్వం మరిచి రాంజీ రెండు కాళ్ల పాదాలపైకి ఎక్కించి గాయపరిచాడు. అక్కడ ఉన్న పెద్దలు సర్దిచెప్పడంతో రాంజీ నొప్పితో నడుచుకుంటూ ఇంటికి బయలుదేరాడు.రాంజీ ఇంటికి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని జర్పుల చిన్న ఇంటి వద్దకు రాగానే, అప్పటికే అక్కడ పొంచి ఉన్న జర్పుల హీరాలాల్, కాంతమ్మ, జశ్వంత్ అనే ముగ్గురు వ్యక్తులు కర్రలతో రాంజీపై ఒక్కసారిగా దాడికి తెగబడ్డారు. జశ్వంత్ అనే యువకుడు రాయి విసరడంతో రాంజీ కుడిచెవి వెనుక భాగంలో బలంగా తగిలి రక్తపుగాయమైంది. రాంజీ ప్రాణభయంతో కేకలు వేయడంతో, ఆయన భార్య జర్పుల రామి పరుగున అక్కడికి చేరుకుని అడ్డువెళ్లింది. దీంతో ఆగ్రహించిన హీరాలాల్, జశ్వంత్ లు కర్రలతో రామి తలపై, కుడిచేతిపై బలంగా కొట్టడంతో ఆమెకు తీవ్రమైన గాయాలయ్యాయి. మరో నిందితురాలు కాంతమ్మ బాధితురాలి జుట్టు పట్టుకుని కిందకు లాగి చేతులతో విచక్షణారహితంగా కొట్టింది.తీవ్రమైన గాయాలపాలైన తల్లిదండ్రులను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు వారి కుమారుడు వినోద్ కుమార్ అక్కడికి రాగా, నిందితులు ముగ్గురు కలిసి వినోద్ కుమార్ చొక్కా గల్లా పట్టుకుని, కిందకు లాగి పడేసి అతనిపై కూడా దాడి చేశారు. స్థానికులు గమనించి గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. గాయపడిన బాధితులను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.ఈ ఘోర దాడిపై బాధితురాలు జర్పుల రామి టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ ప్రాణాలకు ముప్పు తలపెట్టిన హీరాలాల్, కాంతమ్మ, జశ్వంత్‌లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరారు.

# రాచన్నగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

- పాల్గొన్న సర్పంచ్ మడకం విజయ, జిల్లా నాయకులు బత్తుల అంజి
- రూ.1.80 కోట్లతో పాత మోటుగూడెం బీటీ రోడ్డు మంజూరు
- రోడ్డు మంజూరు సహకరించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే జారే కు కృతజ్ఞతలు:సర్పంచ్ మడకం విజయ



**ములకలపల్లి,జూన్ 09(ప్రజాజ్యోతి ):** మండలంలోని రాచన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణం పూర్తిచేసుకున్న ఇళ్లకు మంగళవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడకం విజయ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ జహీరుద్దీన్, జిల్లా నాయకుడు బత్తుల అంజి పాల్గొన్నారు. పాత జిన్నెలగూడెం గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇళ్లకు స్థానిక సర్పంచ్ మడకం విజయ రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు, అధికారులను సర్పంచ్ మడకం విజయ శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని నాణ్యమైన పక్కా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. పాత జిన్నెలగూడెం నుంచి పాత మోటుగూడెం వరకు రూ.1.80 కోట్ల నిధులతో బీటీ రోడ్డు మంజూరైందని, త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు మంజూరుకు సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో పాటు మండల నాయకులకు సర్పంచ్ మడకం విజయ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీవో రామారావు, ఎంపీవో రమేష్‌బాబు, హౌసింగ్ డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వి.వి.ఎస్. వరప్రసాద్, పీఆర్ ఏఈ శ్రీనివాస్, జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్, రాచన్నగూడెం ఉపసర్పంచ్ వగ్గెల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకుడు పోతుగంటి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కొర్సా గణపతి, గ్రామస్తులు సోయం రాము, కీసరి రాము, కీసరి వీరభద్రం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మీడియం బుల్లబ్బాయి, బయటి వీరస్వామి, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోంపల్లి ప్రశాంత్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



**ములకలపల్లి, జూన్ 09(ప్రజాజ్యోతి ):** మండలంలోని సుబ్బనపల్లి గ్రామానికి చెందిన ఫైర్ స్టేషన్ అధికారి సోంపల్లి శ్రీనివాసరావు కుమారుడు సోంపల్లి ప్రశాంత్ ప్రమాదవశాత్తు గాయపడగా,బూర్గంపహాడ్–అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు మంగళవారం ఆయన నివాసానికి వెళ్ళి ప్రశాంత్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్, చెల్లా మాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే అశ్వారావుపేట డివిజన్ సహాయ కార్యదర్శిగా గట్ల శ్రీనివాసరావు



**దమ్మపేట, జూన్ 9,(ప్రజాజ్యోతి):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) అశ్వారావుపేట డివిజన్ సహాయ కార్యదర్శిగా దమ్మపేట గ్రామానికి చెందిన వార్త (రూరల్) విలేకరి గట్ల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.మంగళవారం అశ్వారావుపేటలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అశ్వారావుపేట డివిజన్ మహాసభలో ఈ ఎన్నికలు జరిగాయి. పీవీ నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారుల సమక్షంలో డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలం నుంచి గట్ల శ్రీనివాసరావును డివిజన్ సహాయ కార్యదర్శిగా, దృపతి రంజిత్‌ను కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక చేశారు. గట్ల శ్రీనివాసరావు ఎన్నిక పట్ల దమ్మపేట మండలంలోని పాత్రికేయులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దమ్మపేట సీనియర్ పాత్రికేయులు ఎస్కే గోరే, చిక్కాల శ్రీనివాసరావు, పందేటి సత్యనారాయణ మూర్తి, తోట మల్లేశ్వరరావు, అక్కం సత్యనారాయణ, బెల్లంకొండ రామారావు, గిద్ద సాయి, వినోద్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సమాజ ఐక్యతకు రాష్ట్రస్థాయి సభ

- **మంత్రి తుమ్మలను ఆహ్వానించిన నేతలు**



**దమ్మపేట, జూన్ 9,(ప్రజాజ్యోతి) :** ఆర్యవైశ్య సమాజ ఐక్యత, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 12న హైదరాబాద్‌లోని చంపాపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజాప్రతినిధుల అభినందన సభ, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఆహ్వానించారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, దారా రమేష్‌తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు, రాష్ట్రస్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, పులిపాటి ప్రసాద్, కార్యదర్శి పెండ్యాల విజయ భాస్కర్, పొలిటికల్ కమిటీ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్ కుమార్, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు, చీఫ్ కోఆర్డినేటర్ చారుగుండ్ల నరసింహమూర్తి, దారా మల్లికార్జునరావు, మాశెట్టి వరప్రసాద్, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, వజినేపల్లి చక్రధర్‌రావు, పసుమర్తి గోపాలరావు, పాల్వాయి సీతయ్య, గుండు ఉమా, కాజా చక్రధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మమ్మల్ని మనుషుల్లా చూడండి సార్...

- **కుల బహిష్కరణతో జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించిన గిరిజన వృద్ధ దంపతులు**
- **మా పిల్లలతో ఎవరూ మాట్లాడటం లేదు.. మాకు గ్రామంలో బతికే హక్కు ఉందా లేదా..? అంటూ ఆవేదన**
- **సమీకృత కలెక్టరేట్‌కు చేరుకుని గోడు వెల్లబోసుకున్న మూడ్ వస్త్రం, కాంతి**



**కొత్తగూడెం, జూన్ 9 ( ప్రజాజ్యోతి)** టేకులపల్లి మండలం మూడు తండాలో కుల బహిష్కరణకు గురైనట్లు ఆరోపిస్తున్న గిరిజన వృద్ధ దంపతులు మూడ్ వస్త్రం, కాంతి మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. తమ కుటుంబాన్ని సామాజికంగా వెలివేస్తూ చేతబడి కుటుంబం అంటూ గ్రామంలో అవమానాలకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ అధికారుల ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. తాము పుట్టి పెరిగింది మూడు తండాలోనేనని కానీ ప్రస్తుతం తమను పరాయివారిలా చూస్తున్నారని మూడ్ వస్త్రం చెబుతున్నారు. గ్రామంలో ఎవరూ తమతో మాట్లాడకూడదని తమ ఇంటికి వెళ్లకూడదని కొందరు ఆంక్షలు విధించారని ఆరోపిస్తున్నారు. గ్రామంలో జరిగే శుభకార్యాలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు తమ కుటుంబాన్ని పిలవడం లేదని వాపోతున్నారు. మేము చేసిన తప్పు ఏమిటో కూడా చెప్పకుండా మమ్మల్ని అందరికీ దూరం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబంలోని చిన్నారుల పరిస్థితి మరింత బాధ కలిగిస్తోందని కాంతి చెబుతున్నారు. మా పిల్లలు బయటకు వెళ్తే ఇతర పిల్లలు మాట్లాడటం లేదని కలిసి ఆడుకోవడం లేదంటూ మాతో ఎందుకు ఎవరూ మాట్లాడటం లేదు..? అని అడుగుతున్నారని పిల్లలకి ఏం సమాధానం చెప్పాలో అర్థం కావడం లేదు అని కన్నీటి పర్యంతమవుతున్నారు. తమ కుటుంబాన్ని ఉద్దేశపూర్వకంగానే చేతబడి కుటుంబం గా ప్రచారం చేస్తున్నారని మూడ్ వస్త్రం ఆరోపిస్తున్నారు. ఆ పేరుతో గ్రామ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని తమను తండా నుంచి వెళ్లిపోవాలని ఒత్తిడి చేస్తున్నారని చెబుతున్నారు. మేము ఎవరికి ఎలాంటి హాని చేయలేదని అయినా మమ్మల్ని చెడ్డవాళ్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు అని వాపోతున్నారు. తమకు చెందిన స్థలంలో కొందరు అక్రమంగా కిరాణా దుకాణం ఏర్పాటు చేశారని దానిని ఖాళీ చేయాలని అడిగిన తర్వాతే వేధింపులు ఎక్కువయ్యాయని బాధితులు చెబుతున్నారు. భూమి విషయం ప్రస్తావించిన తర్వాత తమపై వ్యతిరేకత పెరిగిందని ఇప్పుడు ప్రాణభయం కూడా వెంటాడుతోందని పేర్కొంటున్నారు. స్థానిక అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి పరిష్కారం కనిపించలేదని బాధిత కుటుంబం చెబుతోంది. అందుకే చివరి ఆశగా జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించామని పేర్కొంటున్నారు. తమకు ఎవరిపైనా కక్ష లేదని తాము కూడా గ్రామంలో అందరిలాగే గౌరవంగా బతకాలనుకుంటున్నామంటూ మా పిల్లలు, మానవరాళ్లు ఎటువంటి అవమానాలు లేకుండా జీవించాలని కోరారు. తమను సామాజికంగా వెలివేస్తున్న వారిపై చర్యలు తీసుకుని వారికి రక్షణ కల్పించాలని మూడ్ వస్త్రం, కాంతి వేడుకుంటున్నారు. మూడు తండాలో కుల బహిష్కరణ, సామాజిక వెలివేత ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించిన ఈ గిరిజన కుటుంబం ఆవేదన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. బాధితులు చేసిన ఆరోపణలపై అధికారులు ఎలా స్పందిస్తారన్నది వేచిచూడాల్సి ఉంది.

# సొంతింటి కలను నెరవేరుస్తున్నాం





- **ఇందిరమ్మ ఇళ్లతో ప్రజల కళ్లల్లో ఆనందం కనిపిస్తుంది**
- **రహదారుల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది... పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి**
- **ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నాం జారే ఆదినారాయణ అశ్వారావుపేట శాసనసభ్యులు**



**దమ్మపేట, జూన్ 09, ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పూసుకుంట నాయుడుపేట, మొద్దులగూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. పూసుకుంట, నాయుడుపేట గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మొద్దులగూడెం, పట్వారిగూడెం గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్ల నిర్మాణాలకు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డితో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో ప్రజల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. గత ప్రభుత్వాలు హామీలు మాత్రమే ఇచ్చాయని నేటి ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి పేదవాడికి కూడు, గూడు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయి పారదర్శకతతో అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.